


తలుపు తట్టాను.

కాలిమువ్వల సవ్వడి వింటూనే పరిమళ అయివుంటుందనుకొన్నాను. ఊహ నిజం చేస్తూ తలుపు తెరిచింది తనే.

'ఎవరూ!' అన్నట్లు తొంగి చూస్తే ఇంద్రధనుస్సు లాంటి ఆమె కనుబొమలు మరింత అందంగా వంగాయి.

అవి గతంలో ఎన్నిసార్లు మన్మథ బాణాలను నాపై విసిరేశాయి!

"భానూ!" ఆమె కళ్ళల్లో మెరిసిన మెరుపు! ఆ తళతళ విందుపున్నమినాడు కృష్ణమ్మలో కూడా నాకు కవబడలేదు.

లోపలికి నడిచాను ఆమె వెనకే.

మంచినీళ్ళిస్తూ అంది.

"ఆయన ఊళ్ళోలేరు. సాయంకాలంగానీ రేప్రొద్దున గానీ వచ్చేస్తారు. ఊ ఏమిటి విశేషాలు? అంతా కులాసానా? ఇప్పుడు నువ్వు ఆఫీసరువి కదూ! ... పెళ్ళయ్యిందా...? ... ...?"

చెదిరిపోయింది ఆలోచన.

** ** ** **

కాలింగ్ బెల్ నొక్కాను.

ఓ క్షణం పాటు చక్కని మ్యూజిక్. తలుపు తెరుచుకుంది.

"ఎస్?" ఓ ఆజానుబాహువు ప్రశ్నార్థకంగా చూశాడు.

"మిస్టర్ రామకృష్ణా ఆఫ్ లయ్ వోసీ...?"

"ఎస్" కన్ఫర్మేషన్.

"నేను [illegible]రిమళ రిలేటివ్‌ని. [illegible] భాను. ఆఫీసర్ ఇ[illegible] ఆంధ్రాబ్యాంక్" పరిచయం చేసుకున్నాను.

"ఓ! ప్లీజ్ కమిన్!" తలుపు తీశాడు రామకృష్ణ.

మనసులో అనుకున్నాను 'హి ఈజ్ హేండ్సమ్'

"సరీ! సీ హూ హాజ్ కమ్" రామకృష్ణ భార్యను పిలిచాడు. కూర్చోండి. ఇప్పుడే వచ్చేస్తుంది పరిమళ. ఆ ఏం తీసుకుంటారు లెమన్‌వాటర్... కాఫీ...?"

"నో థాంక్స్! మంచి నీళ్ళు చాలు"

"ఓన్లీ వాటర్! ఓ.కె."

నా చూపులు ఎదురుగా వున్న ఫ్లవర్ వేస్ మీద వున్నా, మనోనేత్రం మటుకు పరిమళ కోసం గుమ్మం కేసిచూస్తోంది.

బిస్లరీ సోడా సీసాతో రామకృష్ణ, వంటింటిలోంచి చేయి తుడుచుకుంటూ పరిమళ యిద్దరూ ఒకేసారి ప్రత్యక్షమయ్యారు.

'పరిమళ'

'ఆ వదనంలో ఏం వెతకాలి నేను? ప్రేమా? భయమా? సంకోచమా? నిర్లిప్తతా?'

"హల్లో బాగున్నా...రా భానుగారూ? ఎప్పుడొచ్చారు? ఏమండీ ఈయన భానుప్రకాష్ అని మా బంధువు. బొంబాయిలో వుంటున్నారు. మన మ్యారేజికి రాలేదు లేండి. మీకు తెలీదు" అంటూ పరిమళ భర్త ప్రక్కనే కూర్చున్నది సోఫాలో.

"అంతా బాగున్నారా అత్తయ్య గారూ వాళ్ళూ... అన్నట్టు మీ చెల్లెలు శశి ఏం చేస్తున్నారు? అరే. .. సోడా తీసుకోండి ఎండలోవచ్చారు..."

నాకా ప్రశ్నలన్నీ శబ్దాల్లా తప్ప అర్థాలున్నపదాల్లా వినిపించం లేదు.

మళ్ళీ చెదరిపోయింది ఇమాజినేషన్

** ** ** **

— ఇది నిజం —

"ఇక్కడాపు " అన్నాను ఆటో డ్రైవరుతో.

డబ్బులిస్తూ ఎదురుగా వున్న ఫ్లాట్స్‌కేసి చూశాను.

'త్రివేణీ అపార్టుమెంట్సు' కరెక్ట్! ఇదే మామయ్య చెప్పిన అపార్టుమెంట్స్!

'ఫ్లాట్ నెం. సి.32, వీటిల్లో ఏది సి బ్లాకో? చూద్దాం' అనుకున్నాను.

ఇంతలో ఒకతను స్కూటర్ షెడ్ లోంచి బయటకి తీస్తూ కనబడ్డాడు.

"ఎక్స్‌క్యూజ్ మీ! ఫ్లాట్ సి.32...?"

అతను ఇంటరెస్టింగా చూశాడు. "ఫ్లాట్ సి.32వా?"

"ఎస్."

"ఎవరు కావాలి మీకు అందులో?"

"రామకృష్ణ అని ఐ ఓ సీ లో జాబ్."

"నేనే రామకృష్ణని. కానీ మీరెవరో..."

ఉలిక్కిపడ్డాను. ఇంత తొందరగా ఇతను ఎదురు పడతాడనుకోలేదు నేను.

"నేను... నా పేరు భానుప్రకాష్... పరిమళ మా బంధువౌతుంది. చూద్దామని వచ్చాను. నేను ఘట్‌కోపర్ ఆంధ్రాబ్యాంక్‌లో పనిచేస్తున్నాను" అన్నాను.

"అలాగా! వేరీ గ్లాడ్ టు మీట్ యూ మిస్టర్ ప్రకాష్" అని చేతులు కలిపాడు. అంతలోనే ఆయన రిస్ట్ వాచ్ కేసి చూసుకుని కొద్దిగా యిబ్బంది పడుతున్నట్లు అనిపించడంతో అడిగాను.

"ఏమిటి సర్!"

"అబ్బే ఏం లేదు. ఇప్పటికే ఆఫీసుకు లేటయింది. మీతో కొద్దిగా టైం స్పెండ్ చేద్దామంటే బైదివే... మీరు ఎక్కడ నుంచి వస్తున్నారు?" అన్నాడు నా బేగేజ్ కేసు చూస్తూ.

"బొంబే"

"ఓ అయితే మీరు తప్పక మా యింట్లో ఈ రోజు వుండి తీరాల్సిందే. ప్లీజ్ డోంట్ థింక్ అదర్‌వైజ్.

అయామ్ ఆల్‌రెడీ లేట్ బై ఫార్టీ ఫైవ్ మినిట్స్. ఇంట్లో పరిమళ వుంది. మీరిదిగో ఈ స్టెయిర్ కేస్ నుంచి వెళ్ళండి. థర్డ్ ఫ్లోర్ లెఫ్ట్ సైడ్ సెకండ్ ఫ్లాట్. సాయంకాలం అయిదు గంటల కల్లా నేను ఇంటికి వచ్చేస్తాను... బై!"

హడావుడిగా వెళ్ళి పోయాడు అతను.

నాకు నిశ్చింతగా ఒక రకంగా సంతోషంగా కూడా ఫీలయ్యాను. 'సాయంకాలం లోపల పరిమళతో ఎంతైనా మాట్లాడుకోవచ్చు.'

మెట్లెక్కి, బజర్ నొక్కి, తలుపు తట్టి సి.32 అని వ్రాసి వున్న ఫ్లాట్ కెదురుగా నిల్చున్నాను.

పరిమళ తలుపు తీసింది.

చూడగానే ఒక్క క్షణం విశ్భ్రుబ్ధం! ఆ విశ్భ్రుబ్ధంలోంచి ఆమె మోములోని భావాలు ఏమైనా సవ్వడి చేస్తాయేమోనని చూసి విఫలుణ్ణయ్యాను.

"హలో బావా! రారా!" ఆమె చలనానికీ ఆమె గొంతుకీ పోలికే లేదు. ఒకటి సెలయేరు! ఒకటి మందాకిని!!

"ఏం బావా! ఇప్పటికి గుర్తుకు వచ్చానన్న మాట! ఏడాదికి? అంతేలే పెద్ద ఆఫీసరువి కదా! అంతా బిజీ! అవునా?"

నేను మాట్లాడలేదు. పరిమళనే చూస్తుండి పోయాను.

పరిమళ! నా హృదయరాజ్ఞి! నా ప్రణయ దేవత! అదే మోము! అవే అల్లరి పెదాలు! ఆ నుదురుపై కదులాడే ఆ ముంగురులు! ఆ సంపెంగ ముక్కుపై మెరిసే తెల్లని ముక్కుపుడక! చెవులకు బుట్టలు: ఆ దోసగింజ బొట్టు! అంతా తనే!... కాని నాది మటుకు కాదు.

ఒక్క నిమిషం పరిమళ కూడా ఏమీ తోచనట్టు నిల్చుండి పోయింది. ఇంతలోనే "కూర్చో బావా మంచినీళ్ళు తెస్తాను" అని లోపలికి వెళ్ళింది.

బరువెక్కిన గుండెలతో భారంగా సోఫాలో కూలబడ్డాను.

పరిమళ మంచినీళ్ళు తెచ్చిచ్చింది.

"ఊఁ ఇపుడుచెప్పు ఏమిటి సంగతులు? కులాసానా? అత్తయ్యా వాళ్ళు నీతోనే వుంటున్నారుగా?"

"ఊఁ" తలూపాను.

## శబ్ద నైరాశ్యం

రాయకపోవడం గురించి తప్పు
రాసేందుకేమీ లేదనడం నేరమే.
సరది కాని వాక్యంలో మొహం వెతుక్కునే పరాయితనాన్ని
ఉదయాస్తమయాల విషాదాల్ని పొద్దుపుచ్చిపోతున్న రెండు కళ్ళ కిరాయితనాన్ని
శబ్ద నైరాశ్యాలకేసి ఉరి తియ్యడం విచారమే
తవ్వి తవ్వి తలకెత్తుకునే దుఃఖంతో
కాయితమే ఓ కందకం కాగా
కాల్జారిపోతున్న పరాధీనతకి పట్టుదొరక్కపోడం దుర్భరమే
మైళ్ళ కొద్దీ అల్లుకుంటూ పూల పూమల విట్టూర్పుని గాలి తరగల కప్పిటనీ
సవనగా తడిమి చూడాల్సిన వేళ్ళు అయిదూ
కణుపులు కణుపులుగా విరిగి మోపుకట్టెల వేటుగా
పుట్టి పెరిగిన అరచేతుల పునాదుల్లో చిక్కటెల్లిపోవడం దైన్యమే
భరించలేని అవ్యక్తాల బరువు ప్రకుంగదీస్తుంటే
వ్యక్తమై వున్న వాక్యాల బోలుదనం సిగ్గుపడేలా చేస్తుంటే
కాలాన్ని ద్రవ్యీకరించడంలోనూ
ప్రతీకృతం కామన్న పరిసరాల్ని గడ్డ కట్టించడంలోనూ
చెయి తిరిగిన నంపనా శిల్పం
అన్ని భయోత్పాతాల్ని, బీభత్సాల్ని, ఆత్మ నిమజ్జనాల్ని
కదిలి కదిలి వింటున్నట్టనిపించే యంత్ర లోలకమై
పరిహద్దులు దాటదు
ప్రగల్భాల శుష్క ప్రియుల ముఖలాలసల మోహాన్ని
అడుగెయ్యకుండానే అలుపు తెలీకుండానే అలుముకుంటున్న విరామ సంగీతాన్ని
ఒక అగాథపు అడుగుతట్టు అలతో తూకం వేయాల్సి వుంది
నిన్న పకపకలు తొణికినప్పుడు ఇవాళ నిశ్శబ్దమై రోదించినపుడూ
ఒకే స్తబ్ధ తలు వీస్తున్న ఈ వానకారు మధ్యాహ్నపు చీకి చెట్టు
పిటారు కొమ్మెక్కడుందో
ఎన్ని తుపాన్లతో అది ఓడి వేసారిందో
మనసు చిక్కబట్టుకుంటే తప్ప భావరశ్మి దొరకదు
బతకడం మానేసినట్టనిపించే భయానకమైన సందేహం తీరదు

– కొండేపూడి నిర్మల

''మామయ్య ఏమైనా మారాడా? అంతేనా?''

''ప్చ్!''

''మరి నువ్వేమన్నా మారావా? అంతేనా ఫిలాసఫర్‌లాగా?'' అఢిది నవ్వుతూ.

ఆమె గొంతులో మళ్ళీ చోటు చేసుకున్న తీయదనానికి విస్తు పోయేలోపులే కలుక్కుమంది గుండె ఆ ఎగతాళికి.

''మనిషి ఎందుకు ఫిలాసఫర్‌గా మారతాడో తెలుసా నీకు?''

''ఎందుకో? మార్కెట్‌లో బ్లేడ్లు దొరక్క?''

''హు! నీకంతా తేలిగ్గా వుంది.''

''మంచిదేలే. ఆ. ఎలా వుంది నీ ఉద్యోగం? వచ్చిందా ప్రమోషన్?''

''అప్పుడే? నేచేరి ఎన్నాళ్ళయిందని?''

''అయితే మటుకు? నువ్వు పట్టుపట్టి పైపైకి వెళ్ళిపోవాలే!''

''ఎందుకలా?''

''మరి లేకపోతే ఆయనకంటే నువ్వు అధికుడవెట్లా అవుతావ్?''

''పరిమళా!'' హర్ట్ అయ్యాను.

''కోపం వచ్చిందా? ఊరికే అన్నాలే! నీకిష్టమైన కూర యివాళ. సొరకాయ పాలుపోసి వండాను.

తింటే కోపం తగ్గి పోతుందిలే. ఈ లోపల స్నానం చెయ్యి. ఆయన ఆఫీసుకు వెళ్ళారు భోంచేసిప్పుడే. నీకు వడ్డించేస్తాను.''

''నేను ఆయనను కలిశాను.''

ఒక్క క్షణం నిశ్శబ్దం!

''ఎప్పుడూ?'' అంతలోనే లల్లరి.

''ఇప్పుడే. ఆయనే ఫ్లాట్‌కు దారి చూపించారు. టైం అయిపోయిందని హడావుడిగా వెళ్ళారు.''

''అహా! పరిచయం అయిందీ? పోన్లే నాకు శ్రమ తప్పించావ్ సాయంకాలం!''

మళ్ళీ ఫీలయ్యాను.

''నీకు శ్రమెందుకులే పరిమళా! నేను తరువాత కలుస్తాను'' విసురుగా లేచాను.

''అదిగో మళ్ళీ మొదలెట్టావా ఆ సెన్సిటివ్ టాక్? చేసేది ఆఫీసరుద్యోగం! ఏమన్నా తట్టుకోలేవు! చాల్లే. స్నానానికి నడు'' అంది నవ్వు పెదాల మీదికి రప్పిస్తూ.

''పరిమళా! వైడోంట్యూ అండర్ స్టాండ్ మీ?''

''ఎందుకంటే నేను కూడా సెంటిమెంటల్ ఫూల్‌ని కావడం యిష్టం లేదు కనుక!'' అంది మేటరాఫ్ ఫాక్ట్‌లా.

''పరిమళా! నువ్వు చాలా మారిపోయావు!'' అన్నాను బాధగా — కోపంగా — కసిగా.

''అబద్ధం! ఆమె గొంతుక ఎందుకో వణికింది. ''అబద్ధం అని నీకు ఈ యింట్లోకి అడుగు పెట్టినప్పుడే తెలుసు. నీకు తెలుసునని నాకు తెలుసు. ఇంక నుత్తాపి. స్నానానికి పో!''



ఏం చెయ్యాలో తోయలేదు.

పరిమళను ఆ చెంపా ఈ చెంపా వాయిద్దామనిపించింది. ఇంట్లోంచి వెంటనే వెళ్ళి పోయి మళ్ళీ 'వందేళ్ళ' దాకా పరిమళ మొఖం చూడకూడదనిపించింది.

బలహీనంగా సూట్ కేసులోంచి నా బట్టలు తీసుకుని బాత్‌రూమ్ లోకి నడిచాను.

'ఏమనుకొంటోంది తను? నేనెలా కనబడుతున్నాను? మా ప్రేమ అంత గుర్తుకు లేకుండా పోయిందా? ఎంత దేమేజింగా మాట్లాడుతోంది? ఒక పురుగులా... ఏమీ లెక్క లేనట్లుగా... పెద్ద తెలివైనదానిలా... ఎందుకు ఏమీ అనలేక పోతున్నాను? ... పరాయిదనా?... గౌరవమా? విర్లిప్తతా? హర్టయ్యా? ఎందుకని?'

సెంటిమెంటల్ ఫూల్! ఎంత తేలిగ్గా అనేసింది? అవును ఫూల్‌నే! మరికాక పోతే ఏ ప్రేమ నాశించి, ఏ ఆప్యాయత కోరి నేనిక్కడికి రావాలి తనకు పెళ్ళయిం తరువాత? ఆ గోము చూపులు, ఆ అల్లరి చేష్టలు, ఆ ప్రణయ వాక్కులు, ఆ తన్మయత అవి అన్నీ తన పెళ్ళి అనేగోడ అవతలే ఎక్కడో దాచేసుకుని వుంటుంది. ఇప్పుడు తను ఆ పరిమళ కాదుగదా? పరిమళా రామకృష్ణ! హు!

'కాని ఒక్కసారంటే ఒక్కసారి. తన కళ్ళల్లో ఆనాటి మమత కనబడితే — తను నాది కాకపోయినా — ఈ జన్మంతా — ఆ ఒక్క చూపువే తృప్తిగా తలచుకుంటూ బ్రతుకుదామని వచ్చాను. కానీ పరిమళ... షి ఈజ్ నాటే సెంటిమెంటల్ ఫూల్ లైక్ మీ!... ఎంతో ఎదిగి పోయింది.'

తల తుడ్చుకుంటూ హాలులోకి వచ్చాను. ఇంకా యిందాక కూర్చున్న చోటే కూర్చుని వుందితను. 'మల్లెపూల దొంతర' ఏదో ఆలోచనలో వున్నట్టుంది.

వెంటనే బాధపడ్డాను.

'తనవా నేనలా ఊహించింది! ఈ అనురాగ దేవతేగా ఆనాడు నా గుండెల మీద అన్నీ మర్చి నిదురించింది? ఈ అమాయకురాలి చేతులేగా అల్లరిగా నా క్రాఫ్‌ను చిందర వందర చేసేవి? ఈ నా ప్రాణమేగా చక్కిలిగిలి అంటూనే తన పొట్ట మీద అడిగి అడిగి ముద్దు పెట్టించుకున్నది! 'పరిమళా' అనుకున్నాను ఆర్తిగా మనసులో.


'నాకు తెలుసు. పరిమళను యిప్పుడు ఏ మాత్రం కాంక్షించినా నాకు జన్మ జన్మలకు పుట్టగతులుండవు. మరి నాకేం కావాలి?

''అయిందా స్నానం! ఆడపిల్ల నయం! తొందరగా బయటకు వస్తుంది. యిదిగో వేడి కాఫీ!'' అంది కప్ అందిస్తూ.

ఆమె వంక చూడకుండానే కప్ అందుకున్నాను. నాకు కళ్ళల్లో నీళ్ళు చిప్పిల్లాయ్!

'విధి' ఎంత క్రూరమైంది? ఎందుకో దానికి ప్రేమికులంటే అంత ద్వేషం! విరిసే ప్రతి ప్రేమ పుష్పాన్నీ వరిపి వేసి ప్రతి ప్రణయ సౌధాన్నీ కాలరాసి...'

''అరే నేనిపుడేమన్నానని? ఆడపిల్ల అంటేనే ఏడపు రావాలా? బావా! ఆయ్ పిటీయూ! యిలా అయిపోయే వేంటి నువ్వు? ఏమైనా తీసుకోకూ



డదూ?" అంది కోల్డారిన్ ఎడ్వర్టైజ్‌మెంట్‌లాగా.

నాకు కోపం, కంగారు, సిగ్గు, నవ్వు అన్నీ ఒక్కసారి కల్సి వచ్చి దగ్గు కూడా వచ్చింది.

"అయ్యో 'నివారణ్' యింట్లో లేదే! సారీ బావా! పోనీలే నేనే మనను గానీ ప్లీజ్ కంటిన్యూ యువర్ నీపింగ్ బట్ డోంట్ కఫ్!" అంది నవ్వుతూ.

"నువ్వు బండరాతినయ్యావను కొంటాను పరిమళా! డోంట్యూ అండర్ స్టాండ్ మై మూడ్?

"సారీ! బావా! అంత ఆకలిగా వుందా? ఒక్క ఫైవ్ మినిట్స్" అని వంట గదిలోకి పరుగు తీసింది.

"హు రాక్షసి!" అనుకున్నాను 'మరీ ఫూల్‌ని చేసి పారేస్తోంది'

అయిదు నిమిషాలు కాదు. అరగంటయినా పరిమళ బయటికి రాలేదు వంటగదిలోంచి. నేను అన్యమనస్కంగా పుస్తకాలు తిరగేస్తున్నాను.

'పరిమళా... పరిమళా! అయ్ షుడ్ నాట్ హావ్ కం హియర్ ఆల్‌దినే! అయామ్ డిసప్పాయింటెడ్ ఎలాట్!'

పరిమళ బయటకు వచ్చేసరికి వంట చేసిన అలసట చెమట ఆమె ముఖంలో కనబడుతున్నాయి స్పష్టంగా.

భోజనాల దగ్గర అంది.

"బావా! ఏమన్నా కబుర్లు చెప్పు. కానీ రబ్బరు హేమరింగ్ వేయకు ప్లీజ్! ఆయన నాకు అనారోగ్యంగా వుంటే కంగారు పడతారు. టెల్ మీ ఎబౌట్ బొంబే! అన్నట్లు గేట్‌వే ఆఫ్ ఇండియా ఇంకా అక్కడే వుందా?"

నాకు మళ్ళీ కోపమొచ్చింది.

"అబ్బే! మొన్ననే పెదయాదర వెళ్ళింది ఎవరికో జబ్బుచేస్తేనూ!"

"అయ్‌సీ... మరి నువ్వు ఇటొచ్చావే?"

"అన్నావుగా నువ్వు — ఫూల్‌ని. అందుకని..."

"అయ్‌సీ... బాగుంది"

"పిల్లలా?"

"అవును మొత్తం 12 మంది"

"మీ జీవితంలో ప్రమాదపు అంచున వున్నాను నేను అనే సంఘటన ఏమన్నా జరిగిందా సార్"
ఆ! నా 25వ సంవత్సరంలో జరిగింది
"ఏమిటి సార్ అది"
"నేను చూసిన పెళ్ళి చూపుల్లో అమ్మాయి నచ్చడం"!!
ఆ?

"క్రోక్విల్" —ఖమ్మం

"ఆ!"

"అవును. ఇవాళ క్లాసుకు సెలవు."

"ఏమిటీ నువ్వు క్లాసులు తీస్కుంటున్నావా?"

"ఎస్. నీకేమైనా అభ్యంతరమా?"

"కాదు. ఆయనకేమైనా అభ్యంతరమేమోనని."

"అబ్బే నా పలుకంటే ఆయనకు బంగారం తెలుసా! నువ్వు వర్రీ కాకు. ఇదిగో ఇంకాస్త కర్రీ వేసుకో" అని సొరకాయ కూర మరీ కొసరి వడ్డించింది.

"పరిమళా! నేనెపుడైనా గుర్తుకు వస్తానా?"

"ఏమో! నాకేం తెలుస్తుంది నువ్వు వస్తావో రావో?"

"హు!కాన్ట్ యు బీ సీరియస్?"

"నో! ఆయన కంగారు పడతారు"

నాకు విపరీతంగా కోపం వచ్చింది.

"ఆయనా ఆయనా ఆయనా! నేను ఎదురుగా వున్నానే! నీ మాట కోసం. నీ చల్లటి చూపు కోసం ఇంత దూరం వచ్చానే! వచ్చిన దగ్గర్నుంచి చూస్తున్నాను. ఏమిటే నీ ఉద్దేశం? మాట చొరనీవు! మనసులో విషయం చెప్పనీవు. పోతానంటే పోనీవు. అయామ్ టెరిబ్లీ హర్ట్ పరిమళా! అయామ్ టెరిబ్లీ హర్ట్! ఆ"

"పెరుగు లేదు. మజ్జిగ పోసుకుంటావా?"

దీర్ఘంగా నిట్టూర్పు వచ్చింది నేను.

మజ్జిగ వేసి నిష్క్రమించింది.

నేను మధ్యాహ్నం అంతా పిచ్చిపిండిలాగా చదివిందే చదువుతూ మధ్య మధ్య తను తీసుకొచ్చే టిఫిన తింటూ, కాఫీ తాగుతూ, టి.వి. చూస్తూ, రూబిక్ క్యూబ్ పజిల్స్ సాల్వ్ చేస్తూ... వెధవలా... అంట్ల వెధవలా... అడుక్కు తినే వెధవలా... గడిపాను.

సాయంకాలం రామకృష్ణ వచ్చిం తరువాత మళ్ళీ మనిషినే — నేనూ చదువుకున్న వాడినే — తెలివైనవాడినే — మర్యాదస్తుడినే అని నమ్మగలిగాను.

మర్నాడుదయమే నేను పరిమళ యింట్లోంచి వచ్చేశాను.

** ** ** **

ఆలోచన.

రెండు హృదయాలు మమేకం అనుకుంటే ఒకరి భావాలు మరొకరికి ఎంత దూరానున్నా తెలుస్తాయని ఆర్తితో అలమటిస్తే మరో హృదయం కలవరపడి తీరుతుందని ప్రేమకథారచయితలు ఎందుకన్నారో నాకు తెలీదు.

** ** ** **


నాకు తెలియని ఇంకో విషయం!

నిన్న నాకు కనబడక వంటింట్లో, బాత్ రూమ్‌లో, బెడ్ రూములో దాక్కున్నప్పుడల్లా పరిమళ — గుండె పగిలేలా ఏడ్చిందని — అది నా కోసమేనని.

నాకు తెలియని మరో భయంకరమైన నిజం.

పరిమళ తన పెళ్ళయిన లగాయతూ తనకు తానే మౌనాన్ని శిక్షగా విధించుకున్నదని ఆమె గొంతు గత సంవత్సర కాలంలో ప్రపంచం విన్నది నిన్న నేనున్న కాసేపేనని — రామకృష్ణకు ఆమె పేరుకు మాత్రమే భార్యని.

నిజంగా నాకు తెలీదు ప్రేమ గురించి సరిగ్గా.



ఫోటో: ఎస్.బి. పార్వతి, వెల్లటూరు

